ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 356 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 5 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## కేసీఆర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి

### ఆఫీస్‌లోకి చొచ్చుకెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు

### గజ్వేల్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య తీవ్ర ఉద్రిక్తత

**గజ్వేల్ ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో పొలిటికల్ హైటెన్షన్ నెలకోంది. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు హల్ చల్ చేశారు. సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో క్యాంప్ ఆఫీస్‌లోకి దూసుకు వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు.. అక్కడ సీఎం ఫోటోను పెట్టారు. అనంతరం కార్యాలయం లోపమే జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో క్యాంప్ కార్యాలయంపై దుండగులు దాడికి పాల్పడ్డారు. ఫర్నీచర్, కిటికి అద్దాలు ధ్వంసం చేశారు. అయితే కాంగ్రెస్ కార్యకర్తలే దౌర్జన్యం చేశారని, ఈ దాడికి కాంగ్రెస్ కార్యకర్తలే కారణం అని బీఆర్ఎస్ ఆరోపించింది. తాము క్యాంప్ కార్యాలయంలో కేవలం సీఎం ఫోటోను మాత్రమే పెట్టామని దాడి చేయలేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ పరిణామంతో గజ్వేల్‌లో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో ఎమ్మెల్యే క్యాంప్ ..మిగతా 2లో

## రూ.225 కోట్ల వ్యయంతో

# బాసర ఆలయ అభివృద్ధి

## మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

### ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు

### 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

### అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష ..మిగతా 2లో

## ఆరు గ్యారెంటీలు అమలైతే.. ఇప్పుడే రాజీనామా చేస్తా



### బండి సంజయ్ సంచలనం

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయని నిరూపిస్తే తాను తన పదవికి రాజీనామా చేస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఒకవేళ ఆ హామీలు అమలు కాకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హుజూరాబాద్ గడ్డపై నుండి తాను ఈ సవాల్ విసురుతున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణ శివారులోని డంపింగ్ యార్డ్ కోసం ప్రతిపాదించిన స్థలాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కేరళ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో గ్యారెంటీలు అమలవుతున్నాయని కేరళ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి అసత్య ప్రచారాల వల్లే గతంలో బిహార్, హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం ఎదురైందని గుర్తు చేశారు. తెలంగాణలోని ఏ గ్రామానికైనా కేరళ మీడియా ప్రతినిధులను ..మిగతా 2లో

## ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు

### తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

### బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు



**వరంగల్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు- ..మిగతా 2లో



## మహారాష్ట్రలో.. ఘోర రోడ్డు ప్రమాదం

### బావిలోకి దూసుకెళ్లిన కారు..

### 9 మంది దుర్మరణం

**నాసిక్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ ..మిగతా 2లో

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీపై

# బీఆర్ఎస్ జెండా!



**హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

దాదాపు రెండు నెలల నిరీక్షణకు తెర పడింది. రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికల్లో మేజర్ స్థానాలు అధికార కాంగ్రెస్ కైవసం చేసుకుంది. దీంతో ఆయా ప్రాంతాల్లో కాంగ్రెస్ బలోపేతం అయ్యినట్లు కనిపిస్తుంది. ఎక్కడైతే కాంగ్రెస్ పార్టీకి తక్కువ స్థానాలు ఉన్నాయో కో ఆప్షన్ మెంబెర్స్ సహాయంతో చైర్మన్ పీఠం దక్కించుకున్నారు. ఇదే పద్ధతిలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ దక్కించుకునేందుకు కాంగ్రెస్ విశ్వ ప్రయత్నం చేసింది. చివరికి ఎన్నిక జరగకుండా వాయిదా వేసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో శనివారం నిర్వహించిన చైర్మన్ ఎన్నికలో బీఆర్ఎస్ పై చేయి సాధించింది.

**కాంగ్రెస్ వాక్‌ఔట్..**

చైర్మన్ ఎన్నిక ప్రారంభం అయ్యినా పదినిమిషాల్లో కాంగ్రెస్ వాక్‌ఔట్ చేసింది. పార్టీల బాలబలాలు స్పష్టం కావడంతో 8 మంది కాంగ్రెస్, బీజేపీ ఒకరు, ఆకుల యాదగిరి చొప్పున కౌన్సిల్లర్లు, ఎమ్మెల్యే లు చైర్మన్ పోటీకి అవసరమైన బలం ..మిగతా 2లో



## 28 జిల్లాలతో కొత్తగా ఏపి మ్యాప్ విడుదల

### అమరావతి ప్రాంతానికి ప్రత్యేకంగా గుర్తింపు

**అమరావతి ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర నూతన మ్యాప్‌ను విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసింది. మొత్తం 28 జిల్లాలతో కూడిన ఈ అధికారిక మ్యాప్‌ను ఈ నెల 2వ తేదీన ప్రచురించారు. ఇందులో అత్యంత కీలకమైన అంశం ..మిగతా 2లో

# రూ.225 కోట్ల వ్యయంతో బాసర ఆలయ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా



సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలైతే.. ఇప్పుడే రాజీనామా చేస్తా

మొదటి పేజీ తరువాయి...

తీసుకువెళ్దామని బండి సంజయ్ ప్రతిపాదించారు. అక్కడ గ్యారెంటీ పథకాల అమలును ప్రత్యక్షంగా చూపిస్తే తాను తక్షణమే తన పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. లేనిపక్షంలో ముఖ్యమంత్రి తన పదవి నుండి తప్పుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి ఈ సవాల్‌ను స్వీకరించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్న ప్రభుత్వం.. ఢిల్లీకి, కేరళకు ప్రత్యేక విమానాల్లో వెళ్లడానికి మాత్రం భారీగా ఖర్చు చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ అధిష్టానానికి కప్పం కట్టడానికే నిధులు వాడుతున్నారని



దుయ్యబట్టారు. హుజూరాబాద్ డంపింగ్ యార్డ్ అంశంపై స్పందిస్తూ.. ప్రజల నివాస ప్రాంతాల మధ్య దీనిని నిర్మించడం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. జనాలకు ఇబ్బంది లేని దూర ప్రాంతంలో దీనిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమానికి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అమలు చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా!

మొదటి పేజీ తరువాయి...

లేకపోవడంతో సమావేశం మధ్యలోనే వెళ్లిపోయారు. కాంగ్రెస్ పార్టీ పట్నం పీఠం దక్కించుకోవాలనే ఎన్నో ఆశలతో ప్రయత్నం చేసి బంగపడ్డారు. ఎన్ని రోజుల సమయం ఇచ్చిన కాంగ్రెస్ బీఆర్ఎస్ సభ్యులను ఆకర్శించ లేకుండా పోయారు. దేంతో పట్నం ప్రజల దృష్టిలో కాంగ్రెస్ పలుచన అయ్యినట్లు ప్రచారం జరుగుతుంది.

**ఇచ్చిన మాట ప్రకారం వైస్ చైర్మన్..**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బీజేపీ రెండు స్థానాలు గెలిచింది. అయినప్పటికీ బీజేపీ కి వైస్ చైర్మన్ ఇవ్వడం బీఆర్ఎస్ గొప్ప మనస్సు అని చెప్పాలి. ఎందుకంటె బీజేపీ అభ్యర్థులు ఇద్దరూ ఉంటే ఒకరు కాంగ్రెస్కు, మరొకరు బీఆర్ఎస్ కు మద్దతు ఇవ్వడం గమనర్హం. అయినప్పటికీ బీఆర్ఎస్ ఒక్కరూ మద్దతు ఇచ్చిన వైస్ చైర్మన్ ఇవ్వడం మాట నిలబెట్టుకోవడం జరిగింది.

**చైర్మన్, వైస్ చైర్మన్ వీళ్లే..**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ గా బీఆర్ఎస్ సభ్యులు టేకుల సుదర్శన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ గా బిజెపికి చెందిన ముత్యాల శ్యామలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వీరి చేత ఎన్నిక పరిశీలకులు హాజరై ప్రమాణస్వీకారం చేయించారు. మున్సిపాలిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నిక, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు మధ్యలో నిర్వహించారు.

**బాధ్యతలు స్వీకరించిన చైర్మన్..**

చైర్మన్ గా ఎన్నికైన టేకుల సుదర్శన్ రెడ్డి వెంటనే బాధ్యతలు స్వీకరించారు. పట్నంలో బీఆర్ఎస్ నేతలు భారీ ర్యాలీలు నిర్వహించి, టపాసులు కాల్చి విజయోత్సవాలు చేసుకున్నారు.



## ఘనంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు

# జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపిన కాలనీవాసులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ నీ ఆయన నివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి కలిశారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డిని ఆయన శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్, సంజీవరెడ్డి, ఆర్ కార్తీక్ రావు, మల్లయ్య, కాశీనాథ్, యాదవ్, ఈ రాజేందర్ పటేల్ కు అభినందనలు తెలిపారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పురందరెడ్డి మిత్రబృందము సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన



వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిత్రులు, స్నేహితులు, కమిటీ సభ్యులు సమక్షంలో సురేందర్ రెడ్డి కి గండ పెండారం చేతికి కడియం బహూకరించారు. రామకృష్ణ కాలనీకి ఆయన చేస్తున్న సేవలను, కాలనీ సమస్యలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మిత్రుడు జనంపల్లి పురేందర్ రెడ్డి కి మేము అందరమూ కలిసి గండపెండారం కంకణం బహుకరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్, సూర్యనారాయణ, మూర్తి, నాగేందర్ రెడ్డి, సీకే రెడ్డి, అరవింద్ కుమార్, గ్రానైట్ సూర్యనారాయణ, టైగర్ పురుషోత్తం, కిషోర్, సునీల్, లక్ష్మీనారాయణ, కె.వి. రావు, సతీష్, నాని, రిత్విక్, రోహిత్, జగదీష్ కుమార్, రవీందర్ నాయక్ అనసూయమ్మ వేద పండితులు కిరణ్ పంతులు, పత్రిక సోదరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నా మిత్రులకు అలాగే ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



**సదస్సులో పాల్గొన్న శాస్త్రవేత్తలు**

# తెలంగాణలో పంటల మార్పిడి అవసరం

**బుద్వేల్, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం)**

వరి కి బదులు ఆయిల్ సీడ్స్, పప్పులు, కూరగాయలు, పండ్లు, కమర్షియల్ పంటలను పండించే విదంగా రైతులలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ లోని విస్తరణ విధ్యా సంస్థ (ఈఈ ఐ) సెమినార్ లో శనివారం తెలంగాణ లో పంటల మార్పిడి – అవసరం – సవాళ్లు – అవకాశాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, ఐసీఏఆర్ సంస్థల డైరెక్టర్లు పాల్గొన్నారు. ఫామ్ ఆయిల్ కు మంచి డిమాండ్ ఉందన్న విషయాన్ని రైతులకు తెలియజేయాలన్నారు. ఆ పంట పండించే వారికి ఉన్న సబ్సిడీల గురించి తెలియజేసి ప్రోత్సహించాలన్నారు. కూరగాయల పం టలకు డిమాండ్ ఎక్కువగా ఉందని, తెలంగాణ రాష్ట్రానికి సరిపడే విదంగా కూరగాయల పంటలను పం డిస్తే బాగుంటుందన్నారు. పండ్లు పండించడంలో కూడా రైతులకు అవగాహన పెంచాలన్నారు. అయితే వరి కి పోత్సాహం ఉన్నట్లు మిగతా పంటలకు బోనస్ ఇచ్చే విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, డాక్టర్ దండ రాజిరెడ్డి, విత్తన కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ మాథుర్, రైతు సంఘాల నాయకులు ఎస్ మల్లారెడ్డి, ఎ ప్రసాద్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం బలరాం తదితరులు పాల్గొన్నారు.

# 28 జిల్లాలతో కొత్తగా ఎపి మ్యాప్ విడుదల

మొదటి పేజీ తరువాయి...

ఏంటంటే.. రాజధాని అమరావతి ప్రస్తావన, కొత్తగా ఏర్పడిన జిల్లాల సరిహద్దులను స్పష్టంగా పొందుపరిచారు. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలెట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని 'రాష్ట్ర రాజధాని' గా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. అయితే అమరావతికి ప్రత్యేక బౌండరీలను కేటాయించకుండానే, ఆ ప్రాంతాన్ని రాజధానిగా గుర్తించడం గమనార్హం. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని.. రాష్ట్ర రాజధానిగా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు.. గతంలో ఉన్న 26 జిల్లాలకు అదనంగా.. ఇటీవల మార్కాపురం, పోలవరం అనే రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ రెండు జిల్లాల సరిహద్దులను కూడా తాజా మ్యాప్‌లో తెలియజేశారు. దీంతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. రాష్ట్ర విపత్తు నిర్వాహణ శాఖ ఈ మ్యాప్‌ను విడుదల చేయడం వెనుక ప్రధాన ఉద్దేశం.. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో జిల్లాల వారీగా సహాయక చర్యలు చేపట్టడానికి స్పష్టమైన భౌగోళిక సమాచారం ఉండటమే. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత సరిహద్దుల విషయంలో ఉన్న సందిగ్ధతను ఈ మ్యాప్ తొలగించనుంది.

# ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు

మొదటి పేజీ తరువాయి...

66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

# కేసీఆర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి

మొదటి పేజీ తరువాయి...

కార్యాలయం వద్దకు పోలీసులు భారీగా చేరుకున్నారు. ప్రస్తుతం అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది.

**ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి: హరీశ్ రావు**

గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని మాజీ మంత్రి హరీశ్ రావు ఖండించారు. ఇది ముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి అన్నారు.ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడిగా అభివర్ణించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయం పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియా పై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదు? ఒకవైపు “హేట్ స్పీచ్ బిల్” పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ... మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అని నిలదీశారు.

# మహారాష్ట్రలో.. ఘోర రోడ్డు ప్రమాదం


మొదటి పేజీ తరువాయి...


గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేరకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు.

తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు.

ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపౌ ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు





**కొత్తకోట, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

మదనపురం మండలం నరసింగాపురం గ్రామానికి చెందిన భక్షి మంజుల ,బక్షి చంద్రశేఖర్ రావు కూతురు అమూల్య వివాహం సాయి పవన్ తో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన దీక్షితుల సువర్ణ రఘునాథ్ శర్మ దంపతుల కుమారుడు తో జరిగింది.వనపర్తి పట్టణం కళ్యాణ సాయి గార్డెన్ లో జరిగిన వివాహానికి రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు , బక్షి శ్రీధర్ రావు, బాలయ్య , రిటైర్డ్ జెయింట్ డైరెక్టర్ వెటర్నరీ వి సత్య శీలా రెడ్డి , వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమల్ల భీమిరెడ్డి, సీనియర్ రిపోర్టర్ శ్యాంసుందర్ రెడ్డి ,రిటైర్డ్ వీఆర్వో , వేణు రెడ్డి, బుచ్చారెడ్డి, కొత్తకోట మండలం నాయకులు రాజేందర్ రెడ్డి నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో పిఎసిఎస్ సీఈవో రాఘవేందర్ రెడ్డి సోదరుడు హరీష్ కుమార్ రెడ్డి , శివానీ రెడ్డి ల రిసెప్షన్ సత్యనారాయణ స్వామి వ్రతంలో సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి ,మాజీ మండల ఉపాధ్యక్షులు రాములు, గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు మూలమల్ల యుగందర్ రెడ్డి సత్య రెడ్డి వెంకట్ రెడ్డి సీత మొగులన్న వహీద్ భరత్ ఎండి ముక్రం కృష్ణ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పరిశోధనాశాలలు, రైతులకు మధ్య విద్యార్థులు వారదులుగా ఉండాలి

**ఉద్యాన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి రాజి రెడ్డి**

**హైదరాబాద్(రాజేంద్రనగర్), ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**





విశ్వవిద్యాలయాల్లో పరిశోధనశాలల్లో జరుగుతున్న నూతన ఆవిష్కరణలు ప్రయోగశాల ఫలితాలను రైతులకు అందించేందుకు విద్యార్థులే వారదులుగా పనిచేయాలని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి అన్నారు. విద్యార్థులు ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమల స్థాపించేందుకు ముందుకు రావాలని కోరారు. పంటల సాగు, అధిక దిగుబడులు సాధించేందుకు అనువైన ఆధునిక పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలని ఆయన కోరారు. శనివారం రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులు చేపడుతున్న ఎక్స్పీరియన్స్ లర్నింగ్ ప్రోగ్రాం ప్రాజెక్టులో భాగంగా పలు ప్రాజెక్టు లను ఆయన సందర్శించారు. టిష్యూ కల్చర్ లో విద్యార్థులు నైపుణ్యత పొందుతే, సొంతంగా పరిశ్రమలు చేపట్టవచ్చని అన్నారు. దానిమ్మ, అలంకరణ మొక్కలు, అరటి పంటల్లో టిష్యూ కల్చర్ మొక్కలకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు. రక్షిత సాగు, చలువ పందిర్ల కింద సాగు చేసే ఆకుకూరలు, టమాట, క్యాప్సికం,యూరోపియన్ కుకుంబర్లతో మంచి లాభాలు ఉంటాయని వాటిపై విద్యార్థులు ఇచ్చిన పొందాలని తెలిపారు.విద్యార్థులు చేపడుతున్న ప్రాజెక్టులపై కళాశాల అసోసియేషన్ డాక్టర్ ప్రశాంత్ వివరించారు. చదువుల్లో విద్యార్థుల నైపుణ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ భగవాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె నాగరాజు పాల్గొన్నారు.




ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మీనారాయణను సన్మానించిన అవోప అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్

## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ వైశ్యుల సంక్షేమం కోసం కృషి

**అవోప అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్04(ప్రభాత ఉదయం)**

ఆర్యవైశ్య ప్రజల సమస్యల పరిష్కారానికి ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ చొరవ చూపుతారని ఏవివోపిఏ రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ ఆకాంక్షించారు.ఇటీవల ఆర్య మహాసభ అధ్యక్షుడిగా అమరవాది లక్ష్మీనారాయణ ఎన్నిక కావడంతో శనివారం ఆయనను ఏవిఓపిఏ తరఫున సన్మానించారు.అనంతరం అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...ఇప్పటివరకు ఏ విధంగా అయితే సహకరించారో అదేవిధంగా ఏవిఓపిఏ రాష్ట్ర అధ్యక్షుడి సహకారం కావాలని పేర్కొనడం జరిగింది.అనంతరం అవోపా రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ మాట్లాడుతూ...తెలంగాణలో అవోపా ఆర్యవైశ్య మహాసభ అనుభంద సంస్థలా పనిచేస్తుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ పోల శ్రీధర్,జోనల్ చైర్మన్ అగీర్ అశోక్ కుమార్,రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు మనోహర్రావు,జనరల్ సెక్రెటరీ దుబ్బ అనిల్ కుమార్,ఫైనాన్స్ సెక్రటరీ శివకుమార్,ఆర్గనైజేషన్ సెక్రెటరీ నాగేంద్రయ్య,రంగారెడ్డి జిల్లా అర్బన్ టు అధ్యక్షులు బొడ్డు శ్రీధర్,ఫైనాన్స్ సెక్రటరీ ఇడుకుల లింగయ్య,ఆర్కే పురం అధ్యక్షులు గట్టు హరీష్,వైస్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్,శంకర్,పుప్పాలగూడ యూనిట్ అధ్యక్షులు దారం వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు గగన్ పహాడ్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ లో వివిధ మరల నిమిత్తం ఆదివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి హర్షవర్ధన్ తెలిపారు. గగన్ పహాడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు గ్రీన్ సిటీ, జల్పల్లి, శివాజీ నగర్ ప్రాంతాలు, జై భవాని విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 గంటల నుండి... 16:00 గంటల వరకు జైభవానీ పారిశ్రామిక ప్రాంతాలు, గోల్డ్ డ్రాప్ విద్యుత్ ఫీడర్ పరిధిలోమధ్యాహ్నం 14:30 గంటల నుండి 16:00 గంటల వరకుసాయి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, బలహీన వర్గాల కాలనీ, బాసిరెడ్డి కాలనీ ప్రాంతాలు,మీనా కెమికల్ ఫీడర్ పరిధిలో 14:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పారిశ్రామిక ప్రాంతం, పుకత్‌నగర్ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



రాజేంద్రనగర్ లో శనివారం రాత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ( హరిహర క్షేత్రం) ఆవరణలో జరిగిన హింధు సమ్మేళనానికి వందలాది మంది విద్యార్థులు, విద్యార్థి నాయకులతో కలసి ర్యాలీగా వెళ్లి హాజరైన తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్, హింధు సమ్మేళనం ప్రచార కార్యదర్శి వేముల రామక్రిష్ణ

- బుద్వేల్, ప్రభాత ఉదయం



## డబ్బుల విషయంలో ఒకరికి గాయాలు

**బుద్వేల్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**



తీసుకున్న డబ్బులను తిరిగి ఇవ్వమన్నందుకు జరిగిన ఘర్షణ ఒకరిపై దాడికి దారి తీసింది. అత్తాపూర్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... చింతల్మెట్ కు చెందిన సద్దాం అనే యువకుడు తమ కుటుంబ అవసరాల నిమిత్తం ఎం ఎం పహడీ కి చెందిన జహర్ ఇక్బాల్ అనే వ్యక్తి నుంచి రూ. 4లక్షల వరకు అప్పుగా తీసుకున్నాడు. జహార్ ఇక్బాల్ ఆ డబ్బు ఇవ్వమని సద్దాం ను అడిగినప్పుడల్లా గొడవకు దిగుతున్నాడు. ఇదే విషయంలో జహార్ ఇక్బాల్ తమ కుటుంబ సభ్యులతో కలసి సద్దాం ను శుక్రవారం రాత్రి డబ్బులు అడిగాడు. దీంతో గొడవ జరిగింది. ఈ గొడవలో సద్దాం ను జహార్ ఇక్బాల్ కుటంబ సభ్యులు కట్టెలతో తీవ్రంగా గాయపరిచారు. ఒంటిపై ఇష్టం వచ్చినట్లు కొట్టారు. దీంతో గాయపడ్డ సద్దాం కుటుంబ సభ్యులు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముగ్గురిపై కేసులు నమోదు చేశారు.




మంద కృష్ణ మాదిగ ను కలసిన బుద్వేల్ క్రైస్తవులు, నాయకులు

## ఈస్టర్ హిల్స్ స్థలాన్ని క్రైస్తవులకు ఇప్పించాలి

**బుద్వేల్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం):**

బుద్వేల్ ఈస్టర్ హిల్స్ లో 50 సంవత్సరాలుగా ఈస్టర్ అరుణోధయ ఆరాధనలు నిర్వహిస్తు వస్తున్నామని, ఆ స్థలం చుట్టురా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు ప్రహరీగోడ నిర్మిస్తున్నారని, అది నిర్మించకుండ చూడాలని కోరుతు బుద్వేల్ క్రైస్తవులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద క్రిష్ణ మాదిగ ను కలసి వినతి పత్రం అందజేశారు. క్రిష్ణమాదిగ ను కలసిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు వనం నర్సింహ్మా మాదిగ, కె శంకర్ రావు మాదిగ, క్రైస్తవ సం ఘాల నాయకులు బండ్లగూడెం ప్రసాద్, జాన్ ప్రవీణ్, జాన్ రవి, నవీన్, రవి తదితరులున్నారు.




## విద్యుత్ షాక్‌తో మరణిస్తే ఎక్స్ గ్రేషియా రూ.8 లక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**


రాష్ట్రంలో విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయిన వారికి ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ పెంచింది. ఇప్పటివరకు ఇచ్చే రూ.5 లక్షలను రూ.3 లక్షలు పెంచి మొత్తం రూ.8 లక్షలుగా నిర్ణయించింది. బాధిత కుటుంబాలకు 2 నెలల్లోపు ఈ సాయం అందించాలని డిస్కంలకు ఆదేశించింది. ఏప్రిల్ 1 నుంచి పెంచిన ఎక్స్‌గ్రేషియా అమల్లో ఉంటుందని తెలిపింది.




### రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలో రోడ్డు పక్కన వెలసిన ఆక్రమణలను

# తొలగించిన జీహెచ్ఎంసీ అధికారులు

**బుద్వేల్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**




ఆరాంఘర్ లో కూల్చివేతలు



కూల్చివేతలు అడ్డుకుంటున్న దుకాణదారులు

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలో పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్ వే రోడ్డుకు ఇరువైపుల దుకాణాల ముందు వేసిన షెడ్డులను, రోడ్డు పైన వేసిన 175 ఆక్రమణలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్ లు బి సురేందర్ రెడ్డి, ఎల్ పి మల్లయ్య లు, టౌన్ ప్లానింగ్ విభాగం ఏసీపీలు శ్రీధర్, సుధాకర్ లతో పాటు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ఈ కూల్చివేతలలో పాల్గొన్నారు. రాజేంద్రనగర్, శివరాంపల్లి పోలీసులు బందోబస్తు మధ్య ఈ కూల్చివేతలు కొనసాగాయి. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరాంఘర్ పిస్తా హౌజ్ హోటల్ నుంచి శివరాంపల్లి, శ్రీదేవీ కాలనీ, పీడీపీ చౌరస్తా వరకు 79 ఆక్రమణలను తొలగించగా, అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని డైరీఫామ్ నుంచి పిల్లర్ నెంబర్ 116 వరకు 96 ఆక్రమణలను తొలగించారు. గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల మేరకు రోడ్డు పక్కన నెలకొన్న ఆక్రమణలను తొలగించడం జరిగిందన్నారు. ప్రతి శనివారం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఆక్రమణలను తొలగించడం జరుగుతుందన్నారు. వచ్చే వారం సబ్ రోడ్లలలో పుట్పాత్లను ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు, డబ్బాలను తొలగించడం జరుగుతుందన్నారు.

### భూములు కోల్పోయిన

# రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది

**అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ రెవెన్యూ చంద్రా రెడ్డి రేడియల్ రోడ్ -2 కోసం భూసేకరణకు సంబంధించిన పునరావాస పథకం నిమిత్తం, చేవెళ్ల డివిజన్ పరిధిలోని షాబాద్ మండలం పరిధిలో గల షాబాద్, మిడ్డెగూడ, కేశవగూడ, సంకేపల్లి, నాగర్‌కుంట, భోనగిరిపల్లి అనే 5 గ్రామాలలో గ్రామసభలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి భూమిని కోల్పోయిన రైతులతో మాట్లాడి, రేడియల్ రోడ్ ప్రాజెక్ట్ వల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు. చాలా మంది రైతులు సానుకూలంగా స్పందించినప్పటికీ, మెరుగైన నష్టపరిహారం కోసం డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా షాబాద్ గ్రామానికి చెందిన కాల్వ రామదేవరెడ్డి రాందేవ్ రెడ్డి రేడియల్ రోడ్ కొరకు తనకు సంబంధించిన 24 గుంటల భూమిని ప్రభుత్వం ప్రతిపాదించిన పరిహారంనకు ఇచ్చుటకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ స్వచ్ఛందంగా ప్రభుత్వానికి 24 గంటల భూమిని ఇస్తున్నట్లు లిఖితపూర్వకంగా సంసిద్ధత తెలిపారు.

# విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలి








## కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవ కార్యక్రమాల్లోనూ భాగస్వాములు అయ్యేందుకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం గద్వాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు బిఎస్ జీ, ఎన్ సీ సీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో వారిలో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి అవకాశం ఉందన్నారు. అలాగే సామాజిక సమస్యలపై అవగాహన కలగడమే కాక వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. బి ఎస్ జి విద్యార్థులకు వారి శిక్షణ అనంతరం ఇచ్చే సర్టిఫికెట్ భవిష్యత్తులో వారు ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా పోలీసు శాఖలో రాణించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందన్నారు. ఈ శిక్షణ పొందేందుకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎక్కువగా అవకాశం ఉంటుందని, జిల్లా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండడంతో విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు వివిధ కళలపై, ఇతర అంశాలపై నైపుణ్యాలు పెరిగేందుకు శిక్షణ తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలుకుతూ స్కార్ఫును, బాడ్జిని అందజేశారు. అలాగే జ్యోతి ప్రజ్వలన చేసి, భారతమాత చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం స్కౌట్స్ విద్యార్థులు పరేడ్ నిర్వహించగా అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన వివిధ స్కిట్ ప్రదర్శనలు, స్వాగత నృత్యం ఆకట్టుకుంది. చివరగా అతిథులు విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయలక్ష్మి, బి ఎస్ జి రాష్ట్ర కోశాధికారి రాజగోపాల్, రాష్ట్ర శిక్షకులు అమర జ్యోతి, రవి కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుకాదేవి, స్కౌట్ మాస్టర్లు కృష్ణ కుమార్, ప్రశాంత్ కుమార్, గైడ్ కెప్టెన్లు డా. యాసిం బీ, కవిత, పలువురు విశ్రాంత అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు ఏం రవికుమార్

**కొత్తకోట, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం) మదనాపురం మండలం**

అజ్జకొల్లు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సీఈవో రాఘవేందర్ రెడ్డి సోదరుడు హరీష్ కుమార్ రెడ్డి , శివానీ రెడ్డి ల రిసెప్షన్ వేడుకలకు బిజెపి నాయకులు బి. మొగులన్న, యం. రవికుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



పదవి విరమణ చేసిన అధికారులు, ఉద్యోగులకు సన్మానం చేసిన జలమండలి యాజమాన్యం

## జలమండలిలో 12 మంది ఉద్యోగులు పదవీ విరమణ

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

జలమండలిలో పనిచేస్తున్న పన్నెండు మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. శనివారం ఖైరతాబాద్ లోని బోర్డు ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం సురేష్ పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బస్సుల్లేక విద్యార్థుల అగచాట్లు

### బస్సులు లేక కాలినడకన పాఠశాలకు పోతున్న విద్యార్థులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 ( ప్రభాత ఉదయం)**

సర్కారు పాఠశాలలపై ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోంది. మౌలిక వసతుల కల్పన దేవుడెరుగు.. విద్యార్థులకు ప్రధానమైన రవాణా సౌకర్యం కల్పించడంలో ఘోరంగా విఫలమవుతున్నది. చదువుకునేందుకు గ్రామాల నుంచి మండల కేంద్రాలు, పట్టణాలకు వెళ్లడానికి తగినన్ని బస్సులు లేక విద్యార్థులు పడరానిపాట్లు పడుతున్నారు. కొంతమంది కాలినడకన, సైకిళ్లపై కిలోమీటర్ల దూరం వెళ్లి వస్తున్నారు. కొంతమంది ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రమాదమని తెలిసినా ఆటోల్లో కికిరిసి ప్రయాణం చేస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలో గల పెద్ద ధన్వాడ గ్రామానికి గత పది సంవత్సరాలుగా ఆర్టీసీ బస్సు చెందిన విద్యార్థులు గత 10 సంవత్సరాలుగా ఆర్టీసి బస్సు రావడం లేదు. దీంతో పెద్ద ధన్వాడ నుంచి అయిజ మండలంలోని చిన్నతాండ్రపాడు గ్రామంలో గల జెడ్పీహెచ్ఎస్ లో చదువుతున్న విద్యార్థులు సుమారు 5 కి.మీ నడుచుకుంటు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన విద్యార్థులుఎండకాలంలో ఎర్రటి ఎండలో చెప్పులు లేకుండా 5 కి.మీ. అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలోని జెడ్పి స్కూల్ కి వెళి విద్యనభ్యసిస్తున్నారు. ఎలెక్షన్ల సమయంలో పాలకులు మీ గ్రామానికి రోడ్లు వేస్తాం.. రవాణ సౌకర్యం కల్పిస్తాం, మౌళిక వసతులు మెరుగుపరుస్తాం అంటూ ప్రగల్భాలు పలికి, ఓట్లు వేయించుకుని ప్రజలను మోసం చేస్తున్నారే తప్పా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పెద్దధన్వాడ గ్రామానికి వెళ్లే రోడ్డు పై ఇసుక టిప్పర్ లు, ట్రాక్టర్ ల రాకపోకలతో రోడ్లు గుంతలమయంగా మారి అధ్వానంగా తయారవడంతో ఆర్టీసి బస్సులను నిలిపివేశారు. ఆర్టీసి బస్సులు లేక సరైన రోడ్లు లేక వివిధ రకాల వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. బస్సులు లేక విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు అయినా పాలకులు, పరిపాలన అధికారులు పల్లెల బ్రతుకులు మార్చడం లేదని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మారుమూల గ్రామాల విద్యార్థుల కో సం బస్సులు నడిపించాలని వారు కోరుతున్నారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బిజెపి అధ్యక్షులు రామాంజనేయులు

## అత్యధిక సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బీజేపీ

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వంతో అతిపెద్ద పార్టీగా బీజేపీ పార్టీ నిలిచిందని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. శనివారం గద్వాల పట్టణంలోని డికె. బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..బీజేపీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 5 వ తేదీన ప్రతి కార్యకర్త ఇంటిపై బీజేపీ జెండా ఎగురవేసి సోషల్ మీడియాలో సరళ యాప్లో ఆప్లోడ్ చేయాలని అన్నారు. ఏప్రిల్ 6వ తేదీన ప్రతి పోలింగ్ బూత్ లో 5మంది కి తప్పకుండా ఇంటిపై బిజెపి జెండా ఎగరవేయలని అన్నారు.ఏప్రిల్ 5 నుంచి 7 వరకూ ప్రతి బీజేపీ కార్యకర్త ఇంటిపై పార్టీ జెండాను ఆవిష్కరించి, సీనియర్ కార్యకర్తల్ని సత్కరించాలి అని అన్నారు. గావ్ చలో అభియాన్ పేరుతో ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధివిధానాలు వివరిస్తూ దేశ సేవలో బీజేపీ విజయాలను ప్రచారం చేయాలి. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలి అని సూచించారు.అలాగే మండల కేంద్రంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రతి పోలింగ్ బూత్ లలో జెండా ఎగర వేయాలని అన్నారు.ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా 13 తేదీన సాయంత్రం కొవ్వొత్తులతో నివాళులర్పించి అని, ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ విగ్రహాలను పూలమాలతో అలంకరించి నివాళులు అర్పించి, ఆయన జీవిత విశేషాలతో పాటు సామాజిక న్యాయంపై ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలి' సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్, పట్టణ అధ్యక్షురాలు రజక జయ శ్రీ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్ ,రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీనివాసులు, బిజెపి నాయకులు డిల్లీ వాల కృష్ణ, శ్రీనివాసులు ,అక్బర్ తదితరులు ఉన్నారు.



## బ్రిడ్జి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4(ప్రభాత ఉదయం)**

కేటిదొడ్డి గ్రామంలోని ఊరొద్ద వాగు పై హై లేవల్ వంతెన నిర్మాణానికి శనివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి స్థానిక రైతులతో కలిసి ఊరొద్ద వాగును సందర్శించారు. వర్షాకాలంలో అధిక వర్షాలతో వాగులు ఉధృత్తంగా ప్రవహిస్తున్న క్రమంలో పొలాలకు వెళ్లే రైతులకు ఇబ్బందులుగా మారుతోందని, గ్రామంలో వరద నీరు వచ్చిచేరే అవకాశం ఉందని, రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న సమస్యలను స్థానిక నేతలు, రైతులు గద్వాల ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన గద్వాల ఎమ్మెల్యే శనివారం ఊరొద్ద వాగు బాటను పరిశీలించారు. ఊరొద్ద వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ పర్యటనలో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంతు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, కేటిదొడ్డి సర్పంచు నారాయణ, వార్డు మెంబర్లు, నాయకులు ఉరుకుంరు, చంద్రశేఖర్, యుగంధర్ గౌడ్,,ఉలిగప్ప, బి కొండయ్య, గోపాల్, డి వీరేష్, హెచ్ వీరేష్, హెచ్ తాయప్ప, పిల్లిశ్రీను అంజి, భీమేష్, డబల్ బాయ్ వీరన్న, వీరేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావాలి







## వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర

### విద్యాభివృద్ధితోనే సమాజాభివృద్ధి:ప్రముఖ సంఘ సేవకులు ఎండూరి వెంకట సుదర్శన్

**వనస్థలిపురం, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావాలని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర అన్నారు. శనివారం సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాగృతి అభ్యుదయ సంఘం , వాసవి క్లబ్ ,వనిత క్లబ్ వనస్థలిపురం ఆధ్వర్యంలో పాఠశాలలో శ్రీ సరస్వతి మాత విగ్రహ ఆవిష్కరణ జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర , ప్రముఖ సంఘ సేవకులు ఎండూరి వెంకట సుదర్శన్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ... సరస్వతి నిలయమైన పాఠశాలలో దాతల సహాయంతో శ్రీ సరస్వతి మాత విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించడం సంతోషకరమన్నారు.విద్యార్థులకు చదువు విలువను తెలియజేస్తూ అందరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు చక్కని పేరు తీసుకువచ్చి సమాజంలో ఉన్నతంగా బతకాలని దీనికి చదువు మాత్రమే తోడ్పడుతుందని తెలియజేస్తూ జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు భావన శ్రీనివాస్ ని , వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు శ్రీ చిత్తలూరి వేణుమాధవ్ , సృజన లను ,ఎండోరి వెంకట సుదర్శన్ రావు , కృష్ణకుమారి దంపతులను అభినందించారు .ఈ విగ్రహావిష్కరణలో పాల్గొన్న సుమారు 40 దాతలను సత్కరించారు. భావన శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజం ఈ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల వారి అభివృద్ధికి ముందుకు వచ్చి తమ వంతు సహాయం చేయాలని దీనికి జాగృతి అభ్యుదయ సంఘం ఎల్లప్పుడూ ముందుండి పర్యావరణహితంగా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్ , ఏఏపిసి చైర్మన్ బి మమత కోరిక మేరకు పాఠశాలలో శ్రీ సరస్వతి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసే అవకాశం మా జాగృతి అభ్యుదయ సంఘం , వాసవి క్లబ్ మిత్రులకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు . అనంతరం శ్రీ చిత్తలూరి వేణుమాధవ్ మాట్లాడుతూ... ముందు ముందు కూడా ఈ పాఠశాల అభివృద్ధి పట్ల మా క్లబ్,వనితా క్లబ్ తప్పనిసరిగా సేవలందిస్తామని ఇప్పటివరకు ఒకేషనల్ హాల్ రూపంలో సుదర్శన్ రావు ఆధ్వర్యంలో 15 లక్షలు విలువగల ఒకేషనల్ ల్యాబ్ నిర్మించి ఇచ్చామని భవిష్యత్తులో విద్యార్థుల విద్యా వృద్ధికి మా వంతు ప్రయత్నం చేస్తామని తెలియజేశారు.ప్రధానోపాధ్యాయులు ఎ వి దినేష్ మాట్లాడుతూ... పాఠశాల కొరకు దాతలు అందించిన సహాయాన్ని మా విద్యార్థులు చక్కగా వినియోగించుకొని మా ఉపాధ్యాయుల కృషి మేరకు విద్యార్థుల మంచి భవిష్యత్తుకు పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ , జాగృతి అభ్యుదయ సంఘానికి ప్రధానోపాధ్యాయులు దినేష్ ధన్యవాదాలు తెలియజేశారు



## నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదు

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీ పడబోమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం అయన స్థానిక నాయకులతో కలిసి నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల విషయమై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిశారు. ఇప్పటికే ప్రారంభమై కొనసాగుతున్న పనులతో పాటు జేఎన్టీయూ చౌరస్తా వద్ద స్కైవాక్, మూసాపేట వై జంక్షన్ వద్ద అండర్ పాస్ పనులు, సర్దార్ నగర్ లోని హిందూ స్మశాన వాటిక ప్రారంభోత్సవం, రాజు కాలనీలోని స్థలాన్ని కమ్యూనిటీ హాల్ కే కేటాయించాలని రమేష్ చౌహాన్ ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన ప్రారంభించాల్సిన, అనుమతి పొందిన పనులను వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రతి ఒక్కరు విధిగా ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించుకుంటే డాక్టర్ల సలహా ద్వారా ఆరోగ్యంగా ఉ ండవచ్చని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరకు సాయిబాబా చౌదరి అన్నారు.కేపిహెచ్బి కాలనీ సిక్స్ పేజ్ అబ్దుల్ కలాం పార్కు లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్, ఏషియన్ డెంటల్, సోరియాస్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, జనరల్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 250 మంది కాలనీవాసులు ఈ మెడికల్ క్యాంపు ని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబు చౌదరి మాట్లాడుతూ అందరూ కూడా ఎప్పటికప్పుడు మెడికల్ చకప్ ద్వారా తమ ఆరోగ్య పరిరక్షణ చేసుకోవాలని అదేవిధంగా



కరోనా తర్వాత ఎక్కువ శాతం ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ కూడా అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అంతేకాకుండా ఎక్కువ శాతం క్యాన్సర్ లక్షణాలు ఉ ంటున్నాయని దయచేసి అందరూ కూడా హెల్త్ క్యాంపు ద్వారా క్యాన్సర్ పరీక్షలు కూడా చేయించుకోవాలని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా సాయిబాబా చౌదరి నిర్వహిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో క్యాన్సర్ పరీక్షలు చేయించడం జరుగుతుంది. కాబట్టి పరీక్షలు అందరూ కూడా చేయించుకోవాలని ప్రతి ఒక్కరూ భయంతో కాకుండా బాధ్యతతో తమ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ సాయిబాబా చౌదరి గత 20 సంవత్సరములుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన సాయిబాబా చౌదరి స్వర్గీయ దండమూడి శోభనాద్రి స్ఫూర్తితో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, కరోనా సమయంలో ప్రతి ఒక్కరికి అండగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో కాలనీవాసులు రామారావు, కాలనీ సెక్రటరీ ప్రసాద్, మాజీ అధ్యక్షులు కోటేశ్వరరావు, జయప్రకాష్, చిలుకూరి గోవిందరాజులు, రమణ రావు, కాజా నవీన్, లైన్ రేఖ, వీరన్న బాబు, రాము, శ్రీనివాసరావు, సత్య, త్రినాధ్, వాసిరెడ్డి ప్రదీప్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంతి కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

చీఫ్ జస్టిస్ సూర్యకాంతికి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలుకుతున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

# హైదరాబాద్ చేరుకున్న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంతి

## నేడు హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులను ప్రారంభించనున్న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4(ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో నిర్మించే తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-×× భవన నిర్మాణా పనులకు ఆదివారం చేపట్టే శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం సాయంత్రం రాష్ట్రానికి విచ్చేసిన దేశ ప్రధాన న్యాయస్థానం న్యాయమూర్తి సూర్యకాంతి కి రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఇతర ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు.

# హైదరాబాద్ విశ్వ నగరంగా విలసిల్లడం ఖాయం

## తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

**హైదరాబాద్ ఏప్రిల్ 4(ప్రభాత ఉదయం)**



ఇకపై విశ్వనగరంగా భాగ్యనగర్ విలసిల్ల నుంది అంటే? అవును అని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక హైదరాబాదును విశ్వ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, ఒకవైపు విదేశీ పెట్టుబడులను రాబడుతూనే, మరో వైపు రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు (ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ) అభివృద్ధి చేస్తూ ఐటీని మరింతగా విస్తరిస్తూ మహానగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారని హైదరాబాద్ సికింద్రాబాద్ కు తోడుగా మూడోనగరంగా ఫ్యూచర్ సిటీ ఆవిర్భావం కానుందని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.విదేశీ పెట్టుబడులు బహుళ జాతి సంస్థలు అంతర్జాతీయ జీవనశైలి కలిగిన మహానగరం హైదరాబాదు ప్రపంచంలోని న్యూయార్క్ సిటీ, లండన్, దుబాయ్, దక్షిణ కొరియా, వంటి పూర్తిస్థాయి విశ్వ నగరాలుగా గుర్తింపు పొందాయని హైదరాబాద్ సైతం వేగంగా ఆ స్థాయికి చేరుకుంటుందన్న, దానిలో వాస్తవం ఉందని అన్నారు.

**హైదరాబాదు అభివృద్ధికి మూసి మూలం**

హైదరాబాద్ నగరం మధ్య నుంచి వెళుతున్న మూసీ నదిపై 29 వంతెనలు నిర్మించబడుతున్నాయని, మూసిని దశలవారీగా ప్రభుత్వం అభివృద్ధి చేయనుందని మల్లన్న సాగర్ నుంచి నగరానికి తెచ్చే 20 టిఎంసిల గోదావరి జలాలలో 17.5 టీఎంసీలను తాగునీటికి వినియోగించే అవకాశం ఉందని మిగతా 2.5 టీఎంసీల నీరు ఉస్మాన్ సాగర్ ( గండిపేట) హిమాయత్ సాగర్లకు తరలించి అక్కడి నుంచి నీళ్లను విడుదల చేసి మూసిలో గలగల ప్రవహించేలా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని దీనితో స్వచ్ఛమైన గోదావరి జలాలు మూసిలో పరుగులు తీసే అవకాశం ఉ ందని మూసి నదిలో చుక్క మురుగు నీరు కూడా చేరకుండా ముందుగానే 27 ట్రంక్ లైన్లు నిర్మించి ఎస్టీపీలకు మళ్లించనున్నారని మూసీ నది అభివృద్ధి పూర్తి అయితే లండన్ టోక్యో దుబాయ్ దక్షిణ కొరియా రివర్ ఫ్రంట్ ల మాదిరి నగర హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశించి సరికొత్త హైదరాబాదు గా నిలిచిపోనిందని అన్నారు. దేశంలో అతి పెద్ద ఎకానమీ లో హైదరాబాద్ ఐదవ స్థానంలో ఉందని హైదరాబాదు నుంచి భారత జిడిపి వాటా సుమారు 83 బిలియన్ డాలర్లు ఉన్నట్లు అంచనా అని ఇది 2035 నాటికి 200 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది అని ఒక అధ్యయనం తెలుపుతుందని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.





# నగర ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలి

## జలమండలి ఎండి అశోక్ రెడ్డి

### ట్రాన్స్ మిషన్ , క్యూఏటీ అధికారులతో ఎండీ సమీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

నగర పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సరఫరా, ఇతర అంశాలపై శనివారం ఆయన ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జేఎండీ మయాంక్ మిట్టల్ తో పాటు రీజినల్ ఈడీలు, డైరెక్టర్, ట్రాన్స్ మిషన్, క్యూఏటీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రాన్స్ మిషన్, ట్రీట్ మెంట్ ప్లాంట్స్, వాటర్ క్వాలిటీ, క్లోరినేషన్ వివరాలపై ఎండీ అశోక్ రెడ్డి కూలంకషంగా చర్చించారు. పంపింగ్ స్టేషన్ లలో, నీటిశుద్ధి కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది హాజరు సంబంధించిన వివరాలను ఉన్నతాధికారులు పర్యవేక్షించాలన్నారు. పంపింగ్ స్టేషన్లు, నీటిశుద్ధి కేంద్రాల్లో రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ప్రాంగణంలో సీసీ కెమెరాలను అమర్చి పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సందర్భంగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ... నగరంలో ఎక్కడా తాగునీటి కొరత ఉ ండొద్దని, కలుషిత నీటి సరఫరా సమస్యలు తలెత్తిన చోట్ల ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. ట్యాంకర్లు బుక్ చేసుకున్న వారికి సాధ్యమైనంత వేగంగా సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. వేసవి నేపథ్యంలో నగరంలో అన్ని ప్రాంతాల్లో కేటాయించిన మేరకు నీటి సరఫరా చేయాలని ట్రాన్స్మిషన్ అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా, నీటి కొరత, లో-ప్రెజర్ సమస్యలపై వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ట్రాన్స్ మిషన్, ఓ అండ్ ఎమ్ విభాగాల సమన్వయం కోసం ప్రధాన కార్యాలయంలో ఇరు విభాగాల మధ్య నీటి పంపిణీని పర్యవేక్షణ, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు.వేసవిని దృష్టిలో పెట్టుకుని డిమాండును అంచనా వేసి శ్రీ ద్వారా నీటి సరఫరాకు ప్రణాళికలు వేసుకోవాలన్నారు. ప్రతి జీఎం.. సక్రమ నీటి సరఫరాకు ట్రాన్స్ మిషన్ అధికారుల సమన్వయంతో ఇన్ ఫ్లో ను పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే తాగునీటి సరఫరా సమయాల్లో నీటిని ఇతర అవసరాలకు ఉపయోగిస్తే జరినామాలు విధించడంతోపాటు.. మరికొంత మంది మోటార్లతో నీటిని తోడుతున్న ప్రాంతాల్లో లో-ప్రెజర్ సమస్యలు వస్తున్నాయని.. వీటిని నివారించడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రీజియన్ల ఈడీలు పంకజ, సంతోష్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ఆపరేషన్ డైరెక్టర్లు వినోద్ భార్గవ, నారాయణ, శ్రీనివాస రెడ్డి, సిజిఎంలు, జిఎంలతో పాటు ఐటీ, ట్రాన్స్ మిషన్ అధికారులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు రూ. 3 లక్షల 94 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

## టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

నగరంలో కార్పొరేట్ వైద్యం చేయించుకోని ఆర్థిక స్తోమత లేని నిరుపేదలైన పలువురు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ కు చెందిన మహమ్మద్ సబ్బజ్ ఖాన్ కు, రూ. 41వేలు, బాలానగర్ డివిజన్ కు చెందిన పూర వీరేశం గౌడ్ కు, రూ. 60 వేలు, మూసాపెట్ డివిజన్ కు చెందిన పందులోలు స్వాతికి రూ. 60వేలు, కూకట్ పల్లి కి చెందిన లులకపు వినయ్, రూ. 60వేలు, బాలానగర్ డివిజన్ కు చెందిన తన్నీరు అంజయ్యకు రూ. 60వేలు మూసాపేట్ డివిజన్ కు చెందిన మహమ్మద్ సిరాజ్ రూ. 60వేలు బాలానగర్ డివిజన్ కు చెందిన కాసుల ప్రమీలకు రూ. 53వేల చెక్కులు మంజూరు అయ్యాయి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయానిదికి దరఖాస్తులు చేసుకున్నారు. రూ. 3 లక్షల 94 వేల ముఖ్యమంత్రి సహానిది మంజూరు అయ్యాయి. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బండి రమేష్ చేతుల మీదుగా శనివారం పార్టీ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గాలి బాలాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, సీనియర్ నాయకులు పులి శివకుమార్ గౌడ్, గోపాల్ చౌదరి, రంగమోహన్, అక్బర్, ప్రసన్నకుమార్, మధు, మహేందర్, కలికోట బాలరాజు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రేమావతిపేట లో దళిత సంఘాల నాయకులు

# ఆరాంఘర్ చౌరస్తాలో నిర్వహించనున్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు భారీ సంఖ్యలో తరలి రావాలి :

## ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేష్

### రాజేంద్రనగర్ లో దళిత భవనం నిర్మించి ఇవ్వాలి

### నేడు బాబు జగ్జీవన్ం 119వ జయంతి

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ లో దళిత భవనం నిర్మించి ఇవ్వాలని, దళిత బసీ లలో ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించాలని బాబు జగ్జీవన్ రాం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేశ్, ప్రధాన కార్యదర్శి మంగలారం శ్రీనివాస్, కోశాధికారి పలుగుచెరువు మహేందర్ లు కోరారు. శనివారం ప్రేమావతిపేట్ అంబేద్కర్ యువజన సంఘం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఆదివారం ఆరాంఘర్ బాబు జగ్జీవన్ం చౌరస్తాలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ం 119 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఉదయం 8:30 గంటల నుంచి ప్రారంభమయ్యే జయంతి ఉ త్సవాలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. కళా బృందాలచే దళిత చైతన్య గీతాలు ఆలపించడం జరుగుతుండన్నారు. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ఇంద్రారెడ్డిలు ప్రసాద్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , ఎమ్మెల్యేలు టి ప్రకాశ్ గౌడ్, పి సబితా ఇంద్రారెడ్డి లు హాజరౌతారన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వనం నర్సింహ్మా మాదిగ, కాం గ్రెస్ పార్టీ నాయకులు వి పి లలిత్, దళిత సంఘాల ప్రతినిధులు పి అనిత, పోతురాజు యాదయ్య, గుడిసె యాదయ్య, ఎడ్లకాడి సూర్యం, పంబాల రాజు, పచ్చ నర్సింగ్ రావు, మంత్రి చంద్రశేఖర్, గోల్కొండ రాజ్ కుమార్, గొడుగు సంజీవ, నర్సింగ్రావు, పి మోహన్ రావు , ఎడ్లకాడి చంద్రశేఖర్, సుమన్, వి శ్రీనివాస్, పి నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

**భారీ సంఖ్యలో తరలి రావాలి : దాసరి రమేష్**

ఆరాంఘర్ చౌరస్తాలో ఆదివారం ఉదయం నిర్వహించనున్న భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు రాజేంద్రనగర్ సర్కిల్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేష్ కోరారు. పండుగ వాతావరణం లో జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.




నాంపల్లి వద్ద బుద్వేల్ క్రైస్తవులు

# బుద్వేల్ నుంచి ఆబిడ్స్ వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

**బుద్వేల్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం) :**



రన్ ఫర్ జీసస్ బైక్ ర్యాలీ

బుద్వేల్ యూనైటెడ్ చర్చెస్ ఆధ్వర్యంలో శనివారం క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుద్వేల్ ఈస్టర్ హిల్స్ నుంచి పీడీపీ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లిన క్రైస్తవులు రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని పుర వీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీడీపీ చౌరస్తా నుంచి ఆబిడ్స్ వరకు బైక్లపై ర్యాలీగా వెళ్లారు. యేసు క్రీస్తు సిలువ పై మరణించి మూడవ దినమున సజీవునిగా తిరిగి లేచాడని చెబుతు నినాదాలు చేశారు.




విరాళాలు సేకరిస్తున్న సీపీఐ నాయకులు

# పది రోజుల పాటు ఇంటింటికి సీపీఐ కార్యక్రమాలు

**బుద్వేల్, ఏప్రిల్ 4 (ప్రభాత ఉదయం)**

ఏప్రిల్ 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల కోసం పోరాటాలు చేస్తున్న సీపీఐ పార్టీకి చేయుత నివ్వాలని కోరుతు విరాళాలు సేకరిస్తున్నామని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు, రాజేం ద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అన్నారు. బుద్వేల్, బన్సీలాల్నగర్ లో సీపీఐ ఆధ్వర్యం లో శనివారం ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సీపీఐ వంద సంవత్సరాల చరిత్రలో నాలుగువేల మంది ప్రాణత్యాగాలతో మూడు వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిం దన్నారు. భూమిలేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచడంలో విజయం సాదించిన పార్టీ సీపీఐ పార్టీ అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి పోరాడుతున్న సీపీఐ పార్టీకి ప్రజలు అండగా ఉండాలన్నారు. బుద్వేల్, బన్సీలాల్నగర్ ప్రాం తాలలో శనివారం దుకణదారులు, ప్రజల నుంచి ఇంటింటికి వెళ్లి వారళాలు సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జై ఆనంద్ గౌడ్, రియాజ్. జె విజయానంద్ గౌడ్, మునీశ్వరీ, కె వాణి, జి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608